# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి

మెదక్ · సంగారెడ్డి · సిద్దిపేట

ఆదివారం 27 అక్టోబర్ 2024


# ఘనంగా సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రరావు
- వనదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు
- పత్రికా జర్నలిస్టులకు ఘన సన్మానం









మిగతా 4లో

# ఎమ్మెస్ ఇండస్ట్రీలో బాల కార్మికుల తో ఎట్టి చాకిరి

## మేనేజర్ కిరణ్ గౌడ్ అత్యుత్సాహం





మిగతా 8లో

# మున్సిపాలిటీగా మార్చవద్దని మంత్రికి వినతి



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండలాన్ని మున్సిపాలిటీగా మార్చే నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను కలిసి విజ్ఞప్తి చేశారు. శనివారం మంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గుమ్మడిదల మండలం మున్సిపాలిటీగా మారితే పెద్ద మొత్తంలో వ్యవసాయ భూమిని కోల్పోవాల్సిన వస్తుందన్నారు. మండలంలో వ్యవసాయ భూమి ఎక్కువ సంఖ్యలో ఉందని, దీనిపై సన్న కారు చిన్న కారు రైతులు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వ్యాపారులు ఏజమాన్యాలు జీవనోపాధి కూడా సాగిస్తున్నారని వివరించారు. మున్సిపాలిటీగా మారితే సమస్యలను పెద్ద మొత్తంలో ఎదుర్కోవాల్సి వస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నరసింగరావు, ప్రతాప్ రెడ్డి, వీరారెడ్డి, అజార్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన మందిరానికి కొనసాగుతున్న విరాళాలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ రెండో వార్డ్ బీసీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ధ్యాన మందిరానికి మల్లంపేట గ్రామానికి చెందినకుమార్ గుప్త 21,000, సత్యనారాయణ గౌడ్ 20వేల రూపాయల విరాళాన్ని కుటుంబ సభ్యులతో ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. ఆలయానికి సంపూర్ణ సహకారం అందిస్తున్న దాతలను విశ్వకర్మ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు భరత్ చారి, విట్టల్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణనపై బీజేపీ వైఖరి స్పష్టం చేయాలి

● దేశవ్యాప్తంగా బీసీ కులగణన నిర్వహించాలి ● బీసీ కులగణనపై బిజెపి స్పందించకపోతే మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలలో బుద్ధి చెపుతాం ● బీసీ కులగణన సాధనకై డిసెంబర్ 5,6 తేదీల్లో ఢిల్లీని ముట్టడిస్తాం ● అగ్రవర్ణాల మెప్పు కోసమే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చారు ● ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పాపం మోడీ, కేసీఆర్ లదే ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర తరహాలోనే ఇక దేశవ్యాప్తంగా కూడా జాతి జనగణలో బీసీ కులగణను చేపట్టాలని బీసీ కులగణన పై బిజెపి ప్రభుత్వం తమ వైఖరిని వెల్లడించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు . ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివిధ బీసీ సంఘాలు,కుల సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు.బీసీ కులగణన చేస్తామని చెప్పి అధికారం లోకి వచ్చిన బిజెపి పార్టీ ,ఇప్పుడు పూర్తిగా విస్మరించిందని, జాతీ జనగణలో కులగణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లను జనాభా దామాష ప్రకారం పెంచాలని,సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్రంలోని గత పది సంవత్సరాల బిజెపి పాలనలో బీసీలకు తీవ్రని అన్యాయం చేస్తున్నారని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కల్పించకుండా, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సభకు లేకుండా, బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచకుండా , బీసీలపై క్రిమిలేరును విధించి అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల నోటిఫికేషనలలో బీసీలకు అన్యాయం జరగడానికి ప్రధాన కారణం బిజెపి పార్టీనే అని, ఆ పార్టీ దొడ్డిదారిన అక్రమంగా తీసుకొచ్చిన ఇడబ్లయస్ రిజర్వేషన్ల మూలంగా బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ మూలంగానే బీసీ విద్యార్థులకు మెరిట్ ఉన్నప్పటికీ, ఎక్కువ మార్కులు పొందినప్పటికీ, ఉద్యోగ అవకాశాలు రావడంలేదని చెప్పారు. కానీ ఇడబ్ల్యూఎస్ వర్గాలకు మాత్రం పరీక్ష రాస్తే ఉద్యోగాలు వస్తున్నాయని ఆయన ఆరోపించారు ఇందుకు మొన్న తెలంగాణ రాష్ట్రంలో జరిగిన డీఎస్సీ పరీక్షలు మరియు గ్రూప్ వన్ పరీక్షలే ఇందుకు నిదర్శనమన్నారు.ఇప్పటికే కులగనణనకు మద్దతుగా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు నిలబడ్డాయని, చివరికి ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థ కూడా కులగణను సమర్థించిందని, దేశం లో కులగణని వ్యతిరేకించిన పార్టీ దేశంలో ఒక్క బీజేపీ పార్టీ ఏ అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు . రేవు కేంద్రం ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టబోయే జాతీ జనగనణలో లో బీసీ కులగనన చేపట్టాలని లేని పక్షంలో త్వరలో జరగబోయే మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. దేశవ్యాప్తంగా తక్షణమే బీసీ కులగణన చేపట్టాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో డిసెంబర్ 5 ,6 తేదీల్లో వేలాదిమందితో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి ఢిల్లీలోని ఎర్రకోటను ముట్టడిస్తామని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తొడుకునూరి సత్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శిగా పండ్ల మనోజ్ లకు నియామక పత్రాన్ని శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. బీసీ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేస్తున్న ఇద్దరినీ రాష్ట్రస్థాయి నాయకులుగా ఎన్నికచేసినట్లు ఆయన వెల్లడించారు .రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా తమపై ఎంతో నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జాజుల శ్రీనివాస్ గౌడ్ కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీ ఉద్యమం కోసం తమ వంతు కృషి చేస్తామని వాళ్లు వెల్లడించారు ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జెఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి,బిసి సంక్షేమ సంఘం కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్,బిసి పెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ దుర్గయ్య గౌడ్, గూడూరు బాస్కర్, సంధ్య, శంకర చారి,సందీప్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## కాలనీ ప్రజల కోరిక మేరకు పనులు జరుగుతాయి : ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో గడ్డిఅన్నారం డివిజన్ రెడ్డి బ్రదర్స్ మరియు వివేకానంద నగర్ పరిసర ప్రాంతాల ప్రజలు శనివారం కలవడం జరిగింది.గతంలో రెడ్డి బ్రదర్స్ గల్లీ నుంచి వివేకానంద నగర్ వరకు 1200 ఏం.ఏం.డయా ట్రంక్ లైన్ నిర్మించడం జరిగింది. అట్టి స్థానంలో నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టదలచుకున్నా నేపథ్యంలో కాలనీవాసులు వచ్చి మాకు ఎలాగూ ట్రంక్ లైన్ నిర్మించడం జరిగింది.కావున సరూర్ నగర్ చెరువు నుంచి వచ్చే వరదనీరు పోవడానికి నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం డివిజన్ పరిధిలో మరొక చోటకు తరలిస్తే అట్టి కాలనీవారికి ప్రయోజనం ఉంటుంది అని వారు సుధీర్ రెడ్డి ని కోరారు.మీరు కోరిన విధంగా గడ్డిఅన్నారం డివిజన్ నందు అవసరం ఉన్న ప్రదేశంలో నూతన బాక్స్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,రమేష్ ముదిరాజ్,రమణరెడ్డి,యాదాశంకర్,దేవేందర్ రెడ్డి మరియు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

### మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ సమక్షంలో

## టీయూడబ్ల్యూజేలో చేరిన సీనియర్ జర్నలిస్టులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి : తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ సమక్షంలో శేరిలింగంపల్లి కి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టు టియుడబ్ల్యూజేలో చేరారు. టిఎస్ యుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్ లు మరికొందరు జర్నలిస్టులతో కలిసి టియుడబ్ల్యూజేలో చేరారు. నూతనంగా యూనియన్ లో చేరిన వారిని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని అల్లం నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, జర్నలిస్టులు శశిధర్ శాస్త్రి, మహేష్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను ప్రారంభించిన ఎంపి ఈటల రాజేందర్



కాప్రా,మేజర్ న్యూస్..ఎస్ జి పౌండేషన్,వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ అధ్వర్యంలో సంయుక్తంగా చర్లపల్లి పరిశ్రమల సమాఖ్య సహకారంతో సిఐఎ అడిటోరియంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్,మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావులు ప్రారంభించారు.చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతానికి చెందిన 100కంపెనీలతో పాటు ఇతర ప్రాంతాలు కంపెనీలు ఇందులో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో సిఐఎ అధ్యక్షులు డాక్టర్ కే గోవింద్ రెడ్డి,పత్రినిధులు సుధాకర్, ఐలా చైర్మన్ రోషిరెడ్డి,ఎస్ జి పౌండేషన్ పౌండర్,వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ ప్రతినిధులు,జాబ్ మేళా శ్రీనివాస్,ఐలా ప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,లు పాల్గొన్నారు.

## కేవలం 24 గంటల్లోనే చైన్ స్నాచర్‌ను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఓ వృద్ధురాలి మెడనుంచి మంగళసూత్రంను లాక్కొని తప్పించుకుని పరారీ అయిన చైన్ స్నాచర్‌ను టాస్క్‌ఫోర్స్,వెస్ట్ జోన్ టీమ్,ఎస్.ఆర్.పోలీసులుకల్సి కేవలం 24 గంటలలోపే పట్టుకుని,అతని వద్దనుంచి మూడు తులాల మంగళసూత్రాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఆర్.నగర్ డివిజన్ ఏ.సి.పి. పి.వెంకటరమణ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను శనివారం ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏ.సి.పి. చైన్ స్నాచర్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. బోరబండలోని ఫతేనగర్ ప్రాంతానిఇకి చెందిన జియో కంపెనీలో ఫైబర్ టెక్నిషియన్‌గా విధులు నిర్వహిస్తున్న గుడిమెట్ల గోపినాథ్ (25) ఈనెల 24వ తేదిన ఆలమూరి కృష్ణకుమారి అనే 64 ఏళ్ళ వృద్ధ గృహిణి నడుచుకుంటూ వెళ్ళుతుండగా, ఆకస్మాత్తుగా వెనుకనుంచి ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలోనున్న మూడు తులాల మంగళసూత్రాన్ని లాక్కోనివెళ్ళి పరారయ్యాడని ఆయన చెప్పారు. జరిగిన విషయాన్ని బాధిత గృహిణి, తన భర్త బాలకృష్ణలుకల్సి నేరుగా ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్‌కు ఫోన్‌ద్వారా తగిన సమాచారం ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న తమ టాస్క్‌ఫోర్స్,సౌత్ వెస్ట్ జోన్ టీమ్,ఎస్.ఆర్.నగర్ పోలీసులుకల్సి చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడి ఆచూకి కోసం సి.సి.కెమెరాల ఫుటేజీలను పూర్తిగా పరిశీలి ంచి, అతనికోసం గాలింపును తీవ్రతరం చేస్తుండగా, ఈనెల 5వ తేదిన సాయంత్రం 5.00 గంటల సమయంలో అమీర్‌పేట్‌లోని గురుద్వారా సమీపంలో కేవలం 24 గంటలలోపే, చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డ నిందితుడిని అరెస్టుచేసి, అతనివద్దనుంచి మూడు తులాల మంగళసూత్రాన్నివాహనాన్నిసైతం స్వాధీనం చేసుకుని,రిమాండ్‌కు పంపినట్లు ఏ.సి.పి. వెంకటరమణ తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ టి. శ్రీనాథ్,డి.ఐ. ఎం. గోపాల్, ఇన్‌స్పెక్టర్ ఈ. జంగయ్య, ఎస్.ఐ. అర్వింద్,నవీన్‌కుమార్,డి.ఐ. వై.సురజ్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ భగవాన్ కాలనీ కి చెందిన నాగరాజ మోహన్ అనారోగ్యం తో బాధపడుతూ నిమ్స్ హాస్పటలో చేరాడు.దీంతో మంజురైన 2.20.000 వేల రూపాయల ఎల్‌ఓసీ ని ఎఎస్ రావు నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భవాని నిర్మాణ కార్మికుల సమావేశం




రాంచంద్రాపురం మేజర్ న్యూస్: రామచంద్రపురం బిహెచ్ఇఎల్ ఏఐటీయూసీ యూనియన్ ఆఫీసులో సంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3 వ మహాసభ కరపత్రం విడుదల చేయడం జరిగింది నవంబరు 24 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు సంగారెడ్డి టీఎన్జీవో భవనములో 3వ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ కార్మికులందరికీ పిలుపునివ్వడం జరిగింది జిల్లాలో 28 మండలాల్లోలక్షలాది భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారు వీరందరికీ ప్రభుత్వము భవననిర్మాణ కార్మిక సంక్షేమ మండలి నందు సభ్యత్వం కల్పించగా పోవడం ద్వారా వీరి కుటుంబాలకు రక్షణ లేకుండా పోయిందని రే కాడిన డొక్క నిండా లేని పరిస్థితులు ఎదురవుతున్నాయనిప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న పెళ్లిళ్లకు 30 వేల రూపాయలు సరిపోవటం లేదని దానిని లక్ష రూపాయల వరకు పెంచాలని అలాగే డెలివరీలకు ఇస్తున్న30 వేల నుండి దానిని కూడా లక్ష రూపాయల వరకు పెంచాలి సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలి ప్రమాద సేవలో మరణించిన వారికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని భావన నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నీరుడు సాయిలు బోయిని ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వము వసూలు చేస్తున్న సెస్సు ను ఒకటి శాతం నుండి రెండు శాతం వరకు పెంచాలి వసూలు చేయాలి ప్రస్తుతం కుటుంబంలో ఇద్దరికీ అందజేస్తున్న సంక్షేమ పథకాలను నలుగురికి అందజేయాలని డిమాండ్ చేస్తున్నాం ప్రస్తుతము రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న తంబు ఇంప్రెస్ని వెంటనే రద్దు చేయాలని అలాగే ప్రతి భవన నిర్మాణ కార్మికులతో పాటు అసంఘటిత రంగంలో ఉన్న అందరికీ లేబర్ ఐడెంటి కార్డుని వెంటనే ఇవ్వాలని అలాగనే రెన్యువల్ టైం ని లేబర్ అధికారులు నోటీస్ రూపకంగా ఇచ్చి వాటిని 200 చేయాలని లేబర్ అధికారులను డిమాండ్ చేస్తున్నాము అలాగనే మండలాల్లో లేబర్ ఆఫీసులో అద్దె భవనాల్లో నడుస్తున్నాయని వాటిని ప్రభుత్వం వెంటనే నూతన భవనాలను నిర్మించి మండలాల వారీగా అధికారులు నియమించి లేబర్ లకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన జిల్లా నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటరాజ్యం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నీరుడు సాయిలు జిల్లా నాయకులు శివశంకర్ పిల్లి శ్రీకాంత్ వడ్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

**- మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలకు ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డి. - ఈ నెల 28 న సిద్దిపేట లో మాదిగల ధర్మయుద్ధ సదస్సు**

**: ఎం ఎస్ పి సీనియర్ నేత లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముం ద్రా తీ కృష్ణ మాదిగ**




గజ్వేల్ మేజర్ న్యూస్ : అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉ ద్యోగాలు భర్తీ చేయలని ఎం ఎస్ పి సీనియర్ నేత లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముం ద్రాతీ కృష్ణ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పేర్క పర్శ రాములు, సీనియర్ నేతలు మల్లిగారి యాదగిరి, మైస రాములు డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గ MSP, MRPS ముఖ్య నాయకుల సమావేశం గజ్వేల్ టౌన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ “ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు . ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు . ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టిచర్ పోస్టుల్లో 80% పైగా మాలలకే చెందాయని అన్నారు.రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్ని మాలలకు దోచిపెడుతున్నాడని అన్నారు.తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని అన్నారు.ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేడు అని ప్రశ్నించారు.కమిటీలు,కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి.అప్పటి వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం సిద్దిపేట లో మాదిగల ధర్మయుద్ధ సదస్సును ఈ నెల 28 న సాయంత్రం 4 గంటలకు వయోల గార్డెన్ లో నిర్వహిస్తున్నామని , ముఖ్య అతిథిగా శ్రీ “ మంద కృష్ణ మాదిగ “ గారు పాల్గొంటారని అన్నారు.కావున మాదిగలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీహరి సింధు,ఎమ్మార్పీఎస్ గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ శనిగరి రమేష్,ఎమ్మార్పీఎస్ గజ్వేల్ మండల అధ్యక్షుడు ఉబ్బని ఆంజనేయులు, నాయకులు చిట్యాల రవీందర్, బుర్కి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధియే తన ధ్యేయం, తన లక్ష్యం

***12వ వార్డులో హైమాక్స్ లైట్లను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు***



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు ప్రజల కోరిక మేరకు వార్డు జంక్షన్ల దగ్గర ఎక్కువగా చీకటి ఉన్నందువలన వార్డు ప్రజలు పులి మామిడి రాజును సంప్రదించడం జరిగింది. వార్డు ప్రజల కోరిక మేరకు వెంటనే మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులనుండి ఈశ్వర్ మందిర్ బైపాస్ రోడ్డు వద్ద మరియు ఉషాకిరణ్ యూత్ జంక్షన్ వద్ద రెండు నూతన ఐమాక్స్ లైట్లను వేయించి వాటిని శనివారం నాడు పులిమామిడి రాజు తన చేతుల మీదుగా ప్రారంభించడానికి విచ్చేసిన పులిమామిడి రాజును మహేశ్వర్ స్వామి పంతులు వేదమంత్రాలతో స్వాగతించారు. తదుపరి బిల్లకంటి శ్రీనివాస్ గౌడ్ మరియు తాలెల్మ రాము కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇంత చక్కటి లైటింగ్ను ఏర్పాటు చేయించిన సందర్భంగా వార్డు ప్రజలు చాలా సంతోషాన్ని వక్తపరుస్తూ వార్డు ప్రజలందరి పక్షాన పులిమామిడి రాజుకు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ పులి మామిడి రాజు మాట్లాడుతూ వార్డు అభివృద్ధియే తన ధ్యేయమన్నారు. వార్డులో ఎటువంటి సమస్య అయినా తన దృష్టికి తీసుకురావాలని, వార్డును మరింత అభివృద్ధి మార్గంలోకి తీసుకుపోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు నీలి శ్రీనివాస్ నీలి జగన్నాథం, అంజయ్య, శ్రీనివాస్, నెల్లి కృష్ణ, బిళ్లకంటి శ్రీనివాస్ గౌడ్, నాగిషెట్టి, సిహెచ్.రవి, చీలం సురేష్, అనిల్, సతీష్, వెంకట్, శివ, ప్రతాప్ గౌడ్, బాంచ సతీష్, మాలె శ్రీను, మాణిక్యం, పరమదాసు, బాంచ లక్ష్మయ్య, నీలి వెంకటేశం మరియు ఉషాకిరణ్ యూత్ సభ్యులు మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, మునిపల్లి రమేష్, అఖిల్ , మనోజ్ , నరేష్ , మనోజ్ , ఫయాజ్, అజీమ్, నిస్సార్, ఇలియాస్, అజాస్, నసిర్, సోమ శంకర్ లు పాల్గొన్నారు.

## అశ్విని కుటుంబ సభ్యులకు పరామర్శ



మండల పరిధిలోని మక్త లక్ష్మపూర్ గ్రామంలో బస్సు ఆక్సిడెంట్ లో మృతి చెందిన చిన్నారి అశ్విని తండ్రి బోయిని సరిత –చందు గార్లను డిసిసి ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం రాత్రి పరామర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతు వారి కుటుంబనికి జరిగిన నష్టం పుడ్చలేనిది అనీ వారికి ఆండగా ఉంటామని తెలియజేశారు. వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్.. దాచా సంగమేశ్వర్ ఆర్యన్ సంతోష్.పెర్మడ్లు గౌడ్ సాయి రెడ్డి. రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గ్రామ నాయకులు యువకులు .తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:కాంగ్రెస్ నాయకుల తీరుపై మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు శనివారం బొల్లారంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీలలో హైడ్రా అధికారులు పర్యటించి చెరువు కుంటలు ఎఫ్టిఎల్ పరిధిలో మార్కింగ్ చేయడం జరిగిందన్నారు.ఈ వ్యవహారంలో హైడ్రా అధికారులకు తన పేరుపై కక్షపూరితంగా లేఖను ఇచ్చారని స్థానిక కాంగ్రెస్ నాయకుల తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా తన సంతకాన్ని పూర్తిగా ఫోర్జరీ చేయడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకుల వ్యవహారంపై కౌన్సిలర్లతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఫిర్యాదు చేసిన కాపీని మీడియాకు అందజేశారు. కావాలనే పథకం ప్రకారం తనపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్, ప్రభు నాయక్, మాజీ ఎంపీటీసీ రత్నం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## టిప్పర్లు సంబంధించిన వ్యక్తులపైన కేసులు నమోదు

**-పది టిప్పర్లు ఐదు హిటాచీలు పట్టివేత**

**-టీఎస్ ఐఐసీ భూముల నుండి భూముల నుండి మట్టిని తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు : తూప్రాన్ సిఐ రామకృష్ణ**



తూప్రాన్ సర్కిల్ పరిధిలో శుక్రవారం రాత్రి సీఐ రంగా కృష్ణ ఆధ్వర్యంలో మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొండాపూర్ శివారులో గల టిఎస్ఐఐసి సంబంధించిన భూమిలో కొండాపూర్ మరియు ఇతర గ్రామాలకు సంబంధించిన వ్యక్తులు పది టిప్పర్లు
ఐదు హిటాచీలు పెట్టి ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా లాభం కోసం ప్రేక్షతో డబ్బులకు మట్టిని తరలించడం జరుగుతుంది టీఎస్ ఐఏసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేయడం జరుగుతుంది అలాగే అందులో కొందరు వ్యక్తులను అరెస్టు కూడా చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.


# ఘనంగా సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ వేడుకలు

**● ముఖ్య అతిథిగా హాజరైన మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రరావు ● వనదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**● పత్రికా జర్నలిస్టులకు ఘన సన్మానం**



పాపన్న పేట మేజర్ న్యూస్: నేటి దినపత్రిక సూర్య 18వ వార్షికోత్సవ వేడుకలను శనివారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల పుణ్యక్షేత్రం వద్ద ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. వనదుర్గ అమ్మవారి సన్నిధిలో మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రరావు, నెట్వర్క్ ఇంచార్జ్ భాస్కరరావుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సూర్య దినపత్రిక రిపోర్టర్లు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ... దినదినాభివృద్ధిగా సూర్య దినపత్రిక ప్రజల విశ్వాసాన్ని చూడగొన్నదని ప్రశంసించారు. సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవం జరుపుకోవడానికి ముఖ్య కారణం జర్నలిస్టులేనని స్పష్టం చేశారు. ప్రతిరోజు అన్ని రకాల వార్తల సేకరించి సంస్థ ప్రగతిలో భాగస్వాములైన జర్నలిస్టులను అభినందించారు. వారి సేవలను గుర్తిస్తూ ప్రతి జర్నలిస్టును ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక ఉమ్మడి మెదక్ బ్యూరో సురేందర్ మెదక్ ప్రతినిధి రామకృష్ణ సిద్దిపేట ప్రతినిధి మైపాల్ రెడ్డి ఇన్చార్జులు జర్నలిస్టులు , తదితరులు పాల్గొన్నారు.


















# ఘనంగా సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ వేడుకలు




















# ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొనేటప్పుడు ఐక్యమత్యంగా నిలబడాలి

● ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ ● మెన్ ఫర్ ఉమెన్ కార్యక్రమాన్ని నిర్వహించిన, ● స్టార్ క్యాన్సర్ సెంటర్- స్టార్ హాస్పిటల్స్

● అండగా నిలిచిన పురుషులు, రొమ్ము క్యాన్సర్ బాధితుల వెనుక నిలిచిన అసలు హీరోల గౌరవించే ప్రత్యేకమైన కార్యక్రమం






హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): భారీ ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొనేటప్పుడు ఐకమత్యంగా నిలబడలని ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ అన్నారు. శనివారం హైదరాబాద్ లోని నానక్ రామ్ గూడ లో ఉన్న స్టార్ క్యాన్సర్ సెంటర్ లో క్యాన్సర్ సెంటర్ యొక్క మెన్ ఫర్ విమెన్ కార్యక్రమం రొమ్ము క్యాన్సర్ చికిత్స యొక్క సవాలుతో కూడిన ప్రయాణం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నటుడు శ్రీకాంత్ విచ్చేశారు. ఆవగాహన , యొక్క ప్రాముఖ్యత గురించి ఆయన మాట్లాడుతూ ,ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొనేటప్పుడు అందరూ కలసికట్టుగా నిలబడటం ప్రధానమైన అంశంగా పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్ నివారణలో పురుషులు : స్టార్ క్యాన్సర్ సెంటర్ స్త్రీలకు మద్దతు ఇవ్వడానికి రొమ్ము క్యాన్సర్ నివారణలో పురుషులు చురుకైన పాత్రని ప్రోత్సహించడానికి రూపొందించిన 'మెన్ ఫర్ ఉమెన్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. .భారతదేశంలోని మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అత్యంత సాధారణంగా గుర్తించబడుతున్న క్యాన్సర్. దేశంలో 2022 సంవత్సరంలోనే 216,108 రొమ్ము క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. సంవత్సరానికి 2.3 మిలియన్ల మంది మహిళలు రొమ్ము క్యాన్సర్తో బాధపడుతున్నారు, దీని కారణంగా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 670,000 మంది మరణిస్తున్నారు. భారతదేశంలో ప్రధానంగా యువతలో, యువ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ సంభవం రాబోయే సంవత్సరాల్లో గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని మార్చడానికి ఏకైక మార్గం ముందస్తుగా గుర్తించడం దీని గురించి అవగాహన పెంపొందించడం. రొమ్ము క్యాన్సర్ ఒక జీవితాన్ని మాత్రమే ప్రభావితం చేయదు, కుటుంబంలోని ప్రతి ఒక్కరి హృదయాలను లోతుగా తాకుతుంది, వారు నిర్వర్తించే పాత్రలు మారుతాయి,కుటుంబ సభ్యులు కొత్త బాధ్యతలను స్వీకరిస్తారు. పురుషులు తమకు ఊహించని పాత్రలను స్వీకరిస్తారు. తల్లి యొక్క పోషణాత్మక స్ఫూర్తిని, సోదరి యొక్క సున్నితమైన శ్రద్ధను భార్య యొక్క భక్తిగల మద్దతును స్వీకరిస్తారు.అదే సమయం లో, బలమైన మూల స్తంభాలుగా మారుతారు, ప్రియమైనవారి పక్కన నడుస్తూ, ప్రతి సవాళ్లను వారితో కలిసి ఎదుర్కొంటూ ఓదార్పు ప్రోత్సాహాన్ని అందిస్తారు.ఈ ప్రయాణం కుటుంబం యొక్క అద్భుతమైన స్థితిస్థాపకతను వెల్లడిస్తుంది , ప్రేమ, ధైర్యం ఏకత్వం చీకటి రోజులను కూడా ఆశ స్వస్థత క్షణాలుగా మార్చగలవని నిరూపిస్తుంది. స్టార్ క్యాన్సర్ సెంటర్ యొక్క మెన్ ఫర్ విమెన్ కార్యక్రమం రొమ్ము క్యాన్సర్ చికిత్స యొక్క సవాలుతో కూడిన ప్రయాణంలో తమ ప్రియమైనవారికి తిరుగులేని బలాన్ని అందించిన పురుషులను సత్కరించింది. ఈ పురుషులు తమ ప్రియమైనవారి పోరాటంలో కీలక పాత్ర పోషించినందుకు హీరోలుగా గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమం రొమ్ము క్యాన్సర్ బాధితుల స్థితిస్థాపకతను కూడా జరుపుకుంది, వారి అద్భుతమైన ప్రయాణాల కోసం ప్రేరణాత్మక స్టార్గా అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ గోపిచంద్ మన్నం, స్టార్ హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ గుడిపాటి, స్టార్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ మేదక్కర్, స్టార్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, వాకా భాస్కర్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, హెడ్ సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ విపిన్ గోయల్, సీనియర్ కన్సల్టెంట్, హెడ్ మెడికల్ ఆంకాలజీ డాక్టర్ సాయినాథ్ భేతానభోట్ల, సీనియర్ కన్సల్టెంట్ హెడ్ క్లినికల్ హెమటాలజీ డాక్టర్ ఎఎంవిఆర్ నరేంద్ర, బిఎంటి తమ సహాయ సహకారాలు అందించారు. సీనియర్ కన్సల్టెంట్ హెడ్, సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ విపిన్ గోయల్ మాట్లాడుతూ ,రొమ్ము క్యాన్సర్ ఒంటరిగా పోరాడే యుద్ధం కాదు,ఇది కుటుంబాలు,సమాజం పంచుకునే బంధాలను లోతుగా ప్రభావితం చేస్తుంది.తొలి దశ గుర్తింపు చాలా ముఖ్యమైన ప్పటికీ, అది ప్రయాణంలో ఒక భాగం మాత్రమే. మరొకటి రోగి చుట్టూ ప్రేమ మద్దతు ఉండటం. మన లక్ష్యం కేవలం వ్యాధిని చికిత్స చేయడమే కాదు, కుటుంబం మొత్తంగా మద్దతు ఇవ్వడం. ఈ విధమైన కార్యక్రమాల ద్వారా,తొలి దశ గుర్తింపు, బలమైన మద్దతుతో, మనం క్యాన్సర్ పోరాటంలో భయం నుండి ఆశకు మార్చగలమని ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తామని తెలిపారు.సీనియర్ కన్సల్టెంట్, హెడ్ మెడికల్ ఆంకాలజీ డాక్టర్ సాయినాథ్ భేతానభోట్ల మాట్లాడుతూ పురుషులు తరచుగా క్యాన్సర్ ప్రయాణంలో మౌన బల స్తంభాలుగా ఉంటారు, కానీ వారి పాత్ర కేవలం మద్దతుదారులుగా ఉండటం మాత్రమే కాదు. వారు ప్రేరణదాయకులు, సంరక్షకులు తొలి దశ గుర్తింపు కోసం అనుకూలంగా ఉంటారు. వారి జీవితంలోని మహిళలను క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలని ప్రోత్సహించడం ద్వారా, వారు ప్రాణాలను కాపాడటానికి సహాయం చేయడమే కాకుండా,రొమ్ము క్యాన్సర్తో పోరాడటంలో చురుకుగా పాల్గొంటారు. ఈ చొరవ పురుషులను నిలబడటానికి, స్వయంగా విద్యావంతులు కావడానికి మహిళలు తమ ఆరోగ్యాన్ని నిజంగా పట్టించుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడానికి మహిళలకు సహాయం చేస్తుందని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా స్టార్ హాస్పిటల్స్ స్టార్ సహాయాను ప్రారంభించింది. ఇది వివిధ ఆరోగ్య పరిస్థితుల గురించి ప్రజలకు కీలకమైన సమాచారాన్ని అందించే విస్తృతమైన విద్యా శ్రేణి, సరళ ఆరోగ్య హ్యాక్స్ నుండి తీవ్రమైన ఆరోగ్య సమస్యల వరకు, అలాగే తొలి దశ గుర్తింపు చికిత్సపై మార్గదర్శనం అందిస్తుంది. ఈ ముఖ్యమైన చొరవను శ్రీకాంత్, స్టార్ హాస్పిటల్స్ నాయకత్వ బృందం స్టార్ క్యాన్సర్ సెంటర్కు చెందిన నిబద్ధ వైద్యులతో కలిసి ప్రారంభించారు. స్టార్ క్యాన్సర్ సెంటర్ అన్ని రకాల క్యాన్సర్ల చికిత్సలో అద్వితీయ నిపుణత సంరక్షణను అందిస్తుంది, ఉత్తమ రోగి సంరక్షణ అద్భుతమైన క్లినికల్ ఫలితాలపై దృష్టి సారించి, కేంద్రం అన్ని రకాల క్యాన్సర్ల చికిత్సలో అద్వితీయ వంశావళితో పనిచేస్తుంది, నిపుణులైన ఆంకాలజీ నిపుణులు అధునాతన ఖచ్చితమైన క్యాన్సర్ చికిత్సను అందిస్తారు. ప్రతి చికిత్స ప్రణాళిక ప్రత్యేకమైనది, రోగి అవసరాలకు క్యాన్సర్ రకానికి అనుగుణంగా ఉంటుంది. అందువల్ల, స్టార్ సేవ అత్యంత కస్టమైజ్ చేయబడింది, ప్రతి రోగికి అత్యధిక స్థాయి సంరక్షణ వివరాలపై శ్రద్ధ అందుతుంది.

## మియాపూర్ కృషి నగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ కృషి నగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డివిజన్ లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కారిస్తున్నాని తెలిపారు. కృషి నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని, కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు చిలుకూరి శ్రీనివాస్ గారు, వంశి క్రిష్ణ రెడ్డి , పాపి రెడ్డి , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

### అలరించిన పోలీస్ బ్యాండ్ ప్రదర్శన



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం విపంచి స్కూల్ అఫ్ కూచిపూడి డాన్స్,నృత్య నిర్వాణసంయుక్త నిర్వహణలో కళాకారులు కామాక్షి ప్రదీప్, దీపశిక, పూర్ణిమ, తపస్వి, వేదం గాయత్రీ, కావ్య, ప్రమీల వారు కౌత్వం, జతిస్వరం, సిద్ధివినాయకం, బ్రహ్మంమొకటే, భామాకలాపం, పరులన్న మాట, బృందావన, భో శంభో, స్వగతం అంశాలను ప్రదర్శించి అలరించారు. అనంతరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా శిల్పారామం ఆవరణలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అద్వర్యంలో తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్, ఇండియన్ మిలట్రీ వారు సంయుక్త నిర్వహణలో మిలట్రీ పోలీస్ బ్యాండ్ ని ప్రదర్శించారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

● ఫీజులు విడుదల చేయకపోతే చదువులు కొనసాగేదెలా? ● ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్. ● ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదు. ● కాంగ్రెస్ తెచ్చిన రీయింబర్స్మెంట్ పథకానికి కాంగ్రెస్సే తూట్లు పొడుస్తోంది. ● ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్. ● ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిలకై ఛలో సచివాలయం ఉద్రిక్తత, పోలీసులకు విద్యార్థులకు తోపులాట, అరెస్ట్.

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేదెట్లని, ఫీజు బకాయిల విడుదలపై అనాడు సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని, రాష్ట్ర సర్కార్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ విద్యార్థుల పట్ల వివక్షతను చూపుతుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మండిపడ్డారు. శనివారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు, విద్యార్థులు జిహెచ్ఎంసీ మున్సిపాలిటీ ఆఫీస్ నుండి ర్యాలీ ప్రదర్శనతో సచివాలయం ముట్టడికి వెళ్తుండగా బి.ఆర్.కే భవన్ వద్ద పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులకు, నాయకులకు తోపులాట జరిగింది. దీనితో నాయకులు బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆందోళన చేస్తున్న నాయకులను పోలీస్ లు ఆరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావటానికి విద్యార్థుల పోరాటం వారి తల్లిదండ్రుల సహకారం ఉందన్న విషయం సిఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 13 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు వివిధ రకాల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించినప్పటికీ, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలలో డబ్బులు కట్టి టి.సి ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోలేక ఉన్నత చదువులను మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని, దీనితో విద్యార్థులు తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయటంలో నిర్లక్ష్యం వహిస్తుందని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పిసిసి అధ్యక్షుడు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయటంలో నిర్లక్ష్యం చేయటం సిగ్గుచేటని, పాలకులు మారిన విద్యార్థుల జీవితాలు మారటం లేదని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖకి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజురీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్దిపొందారని, కానీ నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తూ తూట్లు పొడుస్తుందని దుయ్యబట్టారు. విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మొద్దు నిద్రను వీడి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఇటికాల రామకృష్ణ బానోత్ రాఘురాం, గ్యార క్రాంతి, రహమాన్, బరిగల వెంకటేష్, సి. రాజు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు , చైతన్య,వంశీవర్ధన్ రెడ్డి,ముదిగొండ మురళీ,జేరిపోతుల జనార్ధన్, రామరావు వెంకటేష్, దత్తు రెడ్డి, పవన్ చౌహాన్, అంజి, యూనస్ , హరీష్, శ్రావణి , పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల విద్యాభ్యాసానికి చేయూత



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివిఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వేదికగా పూణే నగరానికి చెందిన ప్రముఖ దార్మిక సంస్థ లైలా పూనావాలా ఫౌండేషన్ ప్రతిభ కలిగిన పేద బాలికల ఇంజనీరింగ్ కోర్స్ చదవాలన్న కలను సాకారం చేసేందుకు వారికి స్కాలర్షిప్ రూపంలో నాలుగు సంవత్సరాల కోర్స్ రుసుమును అందిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా కాలేజ్ క్యాంపస్ లో నిర్వహించిన కార్యక్రమంలో లైలా పూనావాలా ఫౌండేషన్ చైర్పర్సన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత లైలా పూనావాలా మాట్లాడుతూ ప్రతిభ కలిగి పేదరికంలో మగ్గుతూ ఇంజనీరింగ్ కోసం చదవాలన్న కోరికను సహకారం చేసుకోలేకపోతున్న నిరుపేద బాలికలకు చేయూత అందించడమే తమ సంస్థ లక్ష్యం అని తెలిపారు. బాలికలకు ప్రతి సంవత్సరం వారి వారి స్థితి గతులను బట్టి స్కాలర్షిప్ రూపంలో ఇంజనీరింగ్ చదువుని ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీలో ఎంపిక చేసిన 136 మంది బాలికలకు స్కాలర్షిప్ సర్టిఫికెట్స్ను అందజేశారు. వివిఎన్ఆర్ విజేఐఈటి ప్రిన్సిపల్ ముఖ్యఅతిథి డాక్టర్ సి డి నాయుడు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమానికి తమ కళాశాల వేదిక కావడం ఆనందా న్నిచ్చిందన్నారు. తమ కళాశాల విద్యార్థులు కూడా ఈ స్కాలర్షిప్ పొందడం ద్వారా తమ ఇంజనీరింగ్ చదువును సాఫీగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైలా పూనావాలా ఫౌండేషన్ ట్రస్టీ ఫిరోజ్ పూనావాలా, కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ బి చెన్నకేశవరావు, అస్మిత పాటిల్, మైక్రోసాఫ్ట్ విజ్ఞానజ్యోతి సీఈఓ డాక్టర్ సంజయ్ కుమార్, కె. శ్రీనివాస్, విద్యార్థులను వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.









# జి.వి.కె.మాల్లో హైదరాబాద్ ఆవేర్నెస్ సైబర్ సెక్యూరిటీ నాలెడ్జ్ సమ్మిట్ కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నుక్కడ్ నాటక్ సారథ్యంలో శనివారం బంజారాహిల్స్లోని జి.వి.కె. మాల్లో హైదరాబాద్ ఆవేర్నెస్ సైబర్ సెక్యూరిటీ సమ్మిట్–2024 కార్యకమం ఘనంగా జరిగింది. ఈ సమ్మిట్లో ప్రధానంగా మూడు సైబర్ క్రైమ్ నేరాల గురించి విద్యార్థులకు,యువతకు తగిన అవగాహన కల్పించారు. మూడు సైబర్ క్రైమ్లలో మొదటిది ఫెక్ స్కీమ్స్, ఐడెంటిటీ థెఫ్ట్,ఓటి.పి./యు.పి.ఐ. ఫ్రాడ్స్పై ప్రధానంగా తగిన అవగాహన కల్పించారు. ఈ సమ్మిట్లో పాల్గొన్న ప్రేక్షకులకు ప్రత్యేకంగా సైబర్ క్రైమ్ హెల్ప్ లన్ నెంబర్,వెబ్సైట్లను అందజేశారు. నవంబర్,2వ తేదిన మరోసారి సెక్రెటరియేట్లోని ప్రసాద్స్లో సాయంత్రం 6.30 గంటలకు స్ట్రీట్ ప్లేలో ఏంటర్టైన్మెంట్,లెర్నింగ్,ఇన్సైట్ఫుల్ కన్వర్సేషన్లను నిర్వహిస్తున్నట్లు నగర పోలీసులు,హెచ్.సి.ఎస్.సి. అధికారులు తెలిపారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం: ఎమెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : పజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తున్నామని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను శాశ్వతంగా దశలవారీగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



# అభివృద్ధి పనులు వేగిరం చేయాలి.. అధికారులకు పద్మారావు గౌడ్ ఆదేశాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలిన సికింద్రాబాద్ శాసన సభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసి నూతన ఎగ్జికిటీవ్ ఇంజనీర్ పేర్రాజు నేతృత్వంలోని ఇంజనీరింగ్ అధికారుల బృందం శనివారం సాయంత్రం సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్తో సమావేశమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళికి అన్ని స్మశాన వాటికలలో ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని, రానున్న ఆల్ సోల్స్డే ను పురస్కరించుకొని క్రిస్టియన్ స్మశాన వాటికలలో సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. లాలాపేట, అడ్డగుట్ట మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులతో పాటు వార్డు కార్యాలయం ఏర్పాటు పనులను పూర్తి చేయాలని, రోడ్ల తవ్వకాలను చేపట్టిన ప్రదేశాల్లో కొత్త రోడ్లు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ.ఈ. పేర్రాజుతో పాటు డీఈఈ స్వర్ణలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాదారులను పట్టుకున్న క్రైమ్ పోలీసులు-ఆరు బైక్ల స్వాధీనం




సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః ద్విచక్రవాహనాలను దొంగిలిస్తున్న నలుగురిని స్పెషల్ జోనల్ క్రైమ్ టీమ్,సి.సి.ఎస్. పోలీసులు కల్సి నిర్వహించిన దాడిలో ముగ్గురు జువైనల్ బాలుళ్లుకా గా, మరో ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సి.సి.ఎస్. డి.డి. డి.సి.పి. తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....మీర్చౌక్ జెహ్రానగర్కు చెందిన అలీ అబ్బాస్ (21)లుకల్సి పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను చాకచక్యంగా తస్కరించి, తప్పించుకుని తిరుగుతున్నట్లు, వీరంతాకల్సి మూడు పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ద్విచక్రవాహనాలను దొంగిలించినట్లు కేసులు నమోదు అయినట్లు డి.సి.పి. తెలిపారు. విచారణ నిమిత్తం వీరందరిని అఫ్జల్గంజ్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసును సి.సి.ఎస్. ఏ.సి.పి. జి. వేంకటేశ్వర్రెడ్డి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ డి. బిక్షపతి ఆధ్వర్యంలో స్పెషల్ క్రైమ్ పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

# నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్కు గోమాత జ్ఞాపికను అందజేసిన చైర్మన్ జస్మత్ పటేల్




అబిడ్స్ జోన్ ఇన్ఛార్జీ,మేజర్న్యూస్ః బషీర్బాగ్లోని పాత పోలీస్ కమీషనర్ కార్యాలయంలో శనివారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,రిటైర్డు డి.ఏస్పీ అనిల్కుమార్ వాజ్పేయిలు మర్యాద పూర్వకంగాకల్సి ఆయనకు ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, గోమాత జా పికను అందజేశారు.

# నివాస స్థలంలో అక్రమంగా టపాసులను నిల్వ ఉంచిన గోడౌన్పై దాడి చేసిన టాస్క్ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జనవాసాలమధ్యనున్న అక్రమంగా టపాసులను నిల్వ ఉంచిన గోడౌన్పై టాస్క్ఫోర్స్,సెంట్రల్ జోన్ టీమ్,సైఫాబాద్ పోలీసులు దాడులు నిర్వహించి, ఓ నిందితుడిని పట్టుకుని, అతనినుంచి సుమారు 5లక్షల విలువైన టపాసులను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మురాద్నగర్ ప్రాంతానికి చెందిన జి. శ్యామ్ (31),దీపావళి పండుగను పురస్కరించుకుని టపాసులు అమ్మి కొంతమేరకు డబ్బులు సంపాదించుకుందామనే ఆలోచనతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి చింతల్బస్తీలోని ఇమామి మన్షన్లోగల గోడౌన్లో అక్రమంగా సుమారు 5లక్షల విలువైన టపాసులను నిల్వ ఉంచినట్లు తమ పోలీసులుకు సమాచారం లభించడంతో, వెంటనే తమ పోలీసులు గోడౌన్పై దాడులు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులను స్వాధీనం చేసుకుని,నిందుతుడిని విచారణ నిమిత్తం సైఫాబాద్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్స్పెక్టర్,సిబ్బంది, సెంట్రల్ జోన్ టాస్క్ఫోర్స్ పోలీసులతోపాటు సైఫాబాద్ పోలీసులు పాల్గొన్నారు.

# ఎమ్మెస్ ఇండస్ట్రీలో బాల కార్మికుల తో ఎట్టి చాకిరి మేనేజర్ కిరణ్ గౌడ్ అత్యుత్సాహం

● లేబర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి ఉండగానే బాల కార్మికుల తో పనులు మూడు
● రోజులుగా సమ్మెకు కూర్చున్న కార్మికులు పట్టించుకోని యజమాన్యం



పుల్కల్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎస్ ఇటిక్యాల శివార్లో గల ఎమ్మెస్ ఇండస్ట్రీ స్పిరిట్ పరిశ్రమలో గత మూడు రోజులుగా కార్మికులకు అలుసుగా చూస్తున్న యజమాన్యంపై శ్రమకు తగ్గ వేతనం ఇవ్వటం లేదని కార్మిక చట్ట హక్కులకు ఉల్లంఘిస్తున్నారని మహిళా కార్మికులు కంపెనీ ముందు నిరసనలు వ్యక్తపరుస్తున్నారు. ఇదే అదునుగా పరిశ్రమ యజమాన్యం మేనేజర్ కిరణ్ గౌడ్ బాల కార్మికుల చేత కంపెనీలోని పనులను చేయించడం జరుగుతుంది. దీనికి ప్రత్యక్ష సాక్షి డిప్యూటీ లేబర్ కమిషనర్ రవీందర్ రెడ్డి చూస్తుండగానే బాల కార్మికులు కంపెనీలో పనిచేయడం అధికారి పట్టించుకోకపోవడం అందరిని ఆశ్చర్యపరిచింది కార్మికుల పట్ల వారికి ఇచ్చే వేతనం పట్ల యాజమాన్యం దిగిరాకపోవడం తో పరిశ్రమలోని మహిళా కార్మికులు నిరసనను కొనసాగిస్తున్నారు సిఐటియు నాయకుల సంఘీభావంతో చర్చలకు ఆహ్వానించిన యాజమాన్యం లేబర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి చర్చలు కొనసాగిస్తున్నారు కార్మిక చట్టాన్ని అవలంబించాలని కార్మికులకు ప్రమాదం జరిగితే అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని కనీస వేతనం పెంచాలని బోనసులు ఇవ్వాలని కార్మికులు కంపెనీ యజమాన్యానికి డిమాండ్ చేశారు యజమాన్యం దిగి రాకపోతే ధర్నాలు నిరసనలు ఇంకా ఎక్కువ చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యా సాగర్ కార్మికులు తెలిపారు.

# మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థులచే సమ్మేళన కార్యక్రమం

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



రామచంద్రపురం మేజర్ న్యూస్: వెలిమెలలోని తెలంగాణ మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థులు వెలిమెలలోని తెలంగాణ మోడల్ స్కూల్ నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు SAYONARA నిర్వహించారు. శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం నుంచి 10 కార్ల కాన్వాయ్లో ఉపాధ్యాయులందరినీ విద్యార్థులు తీసుకెళ్లారు. వెలిమెల శ్రీ దుర్గా శంకర కల్యాణ మండపంలో క్రాకర్స్ పేల్చి, పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు విద్యార్థులకు మరియు పూర్వ విద్యార్థులందరికీ స్నాక్స్ & మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. శ్రీ. మహిపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ వెలిమెల, శ్రీ. B. మల్లా రెడ్డి రిటైర్డ్ ఫ్యాకల్టీ ఆఫ్ ITI & పరోపకారి మరియు రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ కృష్ణ గౌడ్ ఫేర్వెల్ నిర్వహించడంలో పూర్వ విద్యార్థులకు తమ మద్దతు మరియు సహాయాన్ని అందించారు. 11 సంవత్సరాలుగా సేవలందించిన ఉపాధ్యాయులు, సిబ్బందిని పూర్వ విద్యార్థులు సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు రామ్ ప్రసాద్, మొత్తం 18 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు మరియు మునుపటి బృందం సభ్యులు ఘనంగా వీడ్కోలు ఇచ్చిన పూర్వ విద్యార్థులకు మరియు దాతృత్వవేత్తలకు ధన్యవాదాలు తెలిపారు. మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థి గీతిక ప్రధానోపాధ్యాయుడి చిత్రపటాన్ని గీసి ఆయనకు బహుకరించారు.

# రంగంపేట పాఠశాలను సందర్శించిన విద్యాధికారి

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట పాఠశాలను సందర్శించిన విద్యాధికారి సత్యనారాయణ. తో పాటు ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి సి ఆర్ పి రాములు రంగంపేట పాఠశాలను ప్రార్థన సమయాన సందర్శించి విద్యార్థులకు కొన్ని సూచనలు తెలిపారు పాఠశాల కు సంబంధించిన ఎఫ్ ఎల్ ఎన్ రికార్డులు మరియు ఎస్ఏ వన్ జవాబుల పత్రాల మూల్యా కణం ను పరిశీలించారు అనంతరం పాఠశాలలోని ఐదవ తరగతి పిల్లల సామర్థ్య తెలివితేటలని తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రంగంపేట ప్రాథమిక పాఠశాల పిఎస్ హెచ్ఎం వెంకటేశం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



# బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శనివారం ప్రత్యేక అధికా ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహం లోని విద్యార్థుల భోజన గది, రీడింగ్ గది, పడుకునే బెడ్లను పరిశీలించి ఆరా తీశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ప్రత్యేక అధికారి ఎంపీ ఓ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మాణిక్యం సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో ఏవైనా విద్యార్థుల సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

## మైబు సుభాని దర్గా ఉర్సు మహోత్సవం

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో శు క్రవారం నాడు రోజున మైబు సుభని దర్గా ఉర్స్ మహోత్సవాన్ని పురస్కరించుకొని రాయికోడ్ మండల కేంద్రంలో మజీద్ మందిరం నుండి భక్తులు బయలుదేరి మైబు సుభని దర్గ వద్ద గందలను తియ్యడం జరిగింది. ఈ మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రోజున మైబు సుభని దర్గా వద్ద అన్నాదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమము లో గ్రామ ప్రజలందరూ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు మరియు ఈకార్యక్రమంలో పాల్గొన్న వారికీ పెద్దలకు ఘనంగా సన్మానిచ్చారు.



# అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అందూర్ గ్రామస్తులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం అందూరు గ్రామంలోని 118 సర్వే నంబర్ లో గల వ్యవసాయ క్షేత్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారని గ్రామస్తులు శనివారం ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ నర్సింగరావు ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణానికి అడ్డుకున్నారు. పంచాయతీ కార్యదర్శి కను సన్నల్లోనే అక్రమ నిర్మాణం జరుగుతుందని మాజీ సర్పంచ్ ఆరోపించారు. మండలాధికారులు అక్రమ నిర్మాణం పై విచారణ జరిపి తగు విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులతో కలిసి మాజీ సర్పంచ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అందూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి ఆసుపత్రులు సీజ్ చేసిన మండల వైద్యాధికారి



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న 5 ఆర్.ఎం.పి ఆసుపత్రులను మండల వైద్యాధికారి మధుకర్ సీజ్ చేశారు. శనివారం డీఎంహెచ్వో గాయత్రీ దేవి ఆదేశాల మేరకు అన్నారం బొంతపల్లి దోమడుగు గ్రామాల్లో అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఐదు ఆసుపత్రులను వైద్యాధికారి సీజ్ చేశారు. ఆర్.ఎం.పి ఆసుపత్రుల్లో కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అలాకాకుండా ప్రసవాలు ఆపరేషన్లు చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ శ్రీనివాస్ హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం వైద్య సిబ్బంది ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాటలో పాల్గొనాలన్న ఎమ్మార్వో



కుల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలోని శ్రీధర్ గుప్తా రైస్ మిల్ ని ఈనెల 29న కుల్చారంలోని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద శ్రీధర్ గుప్తకు చెందిన రైస్మిల్ వేలంపాటలో దక్కించుకోవాలని ఎమ్మార్వో గఫర్ మియా చెప్పడం జరిగింది ఈ రైస్ మిల్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన ప్రభుత్వానికి 57 కోట్ల 15 లక్షల 73000 వేల 760 రూపాయలు బకాయిలు ఉన్నాయి రైస్ మిల్ తో పాటు సమీపంలోని వ్యవసాయ భూములను వేలంపాటలో అధిక వేలం పాడిన వారికి దక్కుతుందని చెప్పడం జరిగింది ఈ వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు పది లక్షల రూపాయలు కొల్చారం మండలం పేరుపై డిడి తీయాలని వివరించారు ఈ డి డి రంగంపేట సంబంధించి బ్యాంకులో తీయాలని అన్నారు.

# కొల్చారంలో వరస దొంగతనాల



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం హెడ్ క్వార్టర్ లో వరస దొంగతనాలు తమిళనాడు నుంచి తెలంగాణలోని కొల్చారం గ్రామానికి వరి కోత మిషన్ హార్వెస్టర్ వచ్చాయి కొల్చారం లోని ఎల్లమ్మ టెంపుల్ సమీపంలో కిరాయి ఉంటున్న తమిళనాడు కు చెందిన హార్వెస్టర్ చెందిన వ్యక్తులు వరి కోత ముగించుకుని రాత్రి స్పెండర్ ప్లస్ టీ ఎన్ 15 క్యూ 6215 నెంబర్ గల స్పెండర్ ప్లస్ బయట ఉంచి పడుకున్నారు పొద్దున చూసేసరికి బండి లేకపోవడంతో కొల్చారం లోని పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది కొన్ని రోజుల క్రితం పోలీస్ స్టేషన్ అతి చేరువలో గల మెడికల్ షాప్ మీసేవ కేంద్రాలు షట్టర్ పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు మళ్ళీ శుక్రవారం రాత్రి స్పెండర్ ప్లస్ బండి దొంగదించబడింది దొంగల పట్ల భయానికి గురవుతున్న గ్రామ ప్రజలు దొంగల పట్ల తక్షణ చర్యలు తీసుకొని వా పోతున్నారు